www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
శనివారం
29 మార్చి 2025

## విలేఖరులు కావలెను

కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003



# మయన్మార్‌లో భూకంపం

## 700 మంది మృతి

- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- నిమిషాల వ్యవధిలో మూడుసార్లు భూకంపాలు
- మొదటి భూకంప తీవ్రత 7.7గా నమోదు
- బ్యాంకాక్‌లో రైల్వే, మెట్రో సేవలు నిలిపివేత
- మాండలేలో కుప్పకూలిన చారిత్రక అవా బ్రిడ్జి
- థాయ్‌లాండ్, చైనా, భారత్‌లోనూ భూ ప్రకంపనలు

2లో





### అత్యంత శక్తిమంతుల జాబితాలో
# సీఎం రేవంత్‌రెడ్డి

- 2025 సంవత్సరానికి 'ద ఇండియన్ ఎక్స్ ప్రెస్' జాబితా
- వందమంది అత్యంత శక్తిమంతుల్లో 28వ స్థానం
- గడాదితో పోల్చితే 11స్థానాలు మెరుగైన సీఎం స్థానం

**కలంజ్యోతి, హైదరాబాద్ :** తన పరిపాలనా నైపుణ్యం.. ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకుడిగా నిలిచారు. 'ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్' 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు. ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన

మిగతా 2లో

### బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి

## రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయి?

- యువజన డిక్లరేషన్ ఏమైంది?
- ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారు?
- కొత్త పథకాలతో మోసాలకు కుట్ర!

3లో





## అత్యంత శక్తిమంతుల జాబితాలో
# సీఎం రేవంత్‌రెడ్డి

▸▸ మొదటిపేజీ తరువాయి

మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకుడిగా నిలిపేలా చేశాయి. శక్తిమంతులైె వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు. కేంద్ర మంత్రులు ఎస్. జైశంకర్, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, అశ్విన్ వైష్ణవ్, బీజేపీయేతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎం.కె.స్టాలిన్, మమతా బెనర్జీ, సిద్ధరామయ్య వంటి నేతలు తొలి 25 మందిలో ఉన్నారు.

### విధానపరమైన నిర్ణయాలతో...

రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి. పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే 'ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్' అత్యంత శక్తిమంతుల జాబితా2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అనానరు. ఈ గుర్తింపు ప్రజల పట్ల ముఖ్యమంత్రి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.

# మయన్మార్‌లో భూకంపం









**నెపిడో :** మయన్మార్‌ను భూకంపం వణికించింది. ఈ విపత్తులో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నది. రిక్టరు స్కేల్ పై 7.7, 6.4 తీవ్రతతో నిమిషాల వ్యవధిలోనే రెండు బలమైన ప్రకంపనలు నమోదయ్యాయి. భూకంపం మృతుల సంఖ్య 700కి పెరిగింది. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో సెంట్రల్ మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే గుర్తించింది. ఈ భూకంపం ధాటికి మయన్మార్ మొత్తం వణికిపోయింది. రోడ్లు, వంతెనలు, ఎయిర్ పోర్ట్‌లు ధ్వంసమయ్యాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ భూకంపం తీవ్రతకు మయన్మార్ రాజధాని నేపిడాలో 1,000 పడకల ఆస్పత్రి ధ్వంసమైంది. ఇది నగరంలోనే అతిపెద్దదని స్థానిక మీడియా తెలిపింది. ఈ ఘటనతో క్షతగాత్రులకు వీధుల్లోనే చికిత్స అందిస్తున్నారు. అదేవిధంగా మండలేలో ప్రార్థనల సమయంలో ఓ మసీదు కూలిపో యింది. రంగంలోకి దిగిన ఆర్మీ ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేసింది. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నది. మరోవైపు విపత్తు నేపథ్యంలో మన్మార్‌లోని ఆరు రాష్ట్రాల్లో ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించింది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. మరో వైపు థాయ్‌లాండ్‌లో కూడా భూ ప్రకపంనలు నమోదైన విషయం తెలిసిందే. బ్యాంకాక్‌లో 7.3తో భూమి కంపించింది. ఈ భూకంపం ధాటికి ఇప్పటి వరకూ ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. దాదాపు 90 మందికిపైగా గల్లంతయ్యారు. మరోవైపు ఈ భూకంపం ధాటికి పొరుగున ఉన్న థాయ్‌లాండ్ లోనూ భూమి భారీగా కంపించింది. చైనా, భారత్, లావోస్, బంగ్లాదేశ్‌లోనూ ఈ ప్రకంపనల ప్రభావం కనిపించింది. మయన్మార్‌లో శుక్రవారం మధ్యాహ్నం 12.50గంటల ప్రాంతంలో తొలుత భూమి భారీగా కంపించింది. ఆ తర్వాత నిమిషాల వ్యవధిలోనే మరో రెండుసార్లు కంపించింది. మొదటిసారి రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో.. రెండోసారి 6.4 తీవ్రత.. మూడోసారి 4.9 తీవ్రత నమోదైంది. సెంట్రల్ మయన్మార్‌లోని సగైంగ్‌కు 16 కిలోమీటర్ల దూరంలో.. సుమారు 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్ర నమోదైంది. మరోసారి భూకంపం వస్తాయన్న హెచ్చరికలు అక్కడి అధికారులు భవనాల నుంచి జనాల్ని ఖాళీ చేయిస్తున్నారు.

**థాయ్ లాండ్ లోనూ..**

**భారతీయుల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిన ఇండియన్ ఎంబసీ**

మయన్మార్ భారీ భూకంపం పొరుగున ఉన్న థాయ్‌లాండ్ పైనా తీవ్ర ప్రభావం చూపెట్టింది. ఉత్తర భాగం ప్రత్యేకించి రాజధాని బ్యాంకాక్ భారీ ప్రకంపనతో వణికిపోయింది. రిక్టర్ స్కేల్ పై 7.3 తీవ్రత నమోదైంది. వందల భవనాలు కుప్పకూలిపోవడంతో మృతుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా ఎమర్జెన్సీ ప్రకటించారు. ఈ విపత్తు నేపథ్యంలో బ్యాంకాక్ లోని భారత రాయబార కార్యాలయం అప్రమత్తమైంది. ఈ మేరకు థాయ్‌లాండ్ లోని భారతీయుల సహాయార్థం హెల్స్‌లైన్ ఏర్పాటు చేసింది. బాధితుల కోసం +66 618819218 నంబర్‌ను జారీ చేసింది. అత్యవసర పరిస్థితుల్లో ఈ నంబర్‌ను సంప్రదించాలని సూచించింది.

**భారత్‌లోనూ భూ ప్రకంపనలు..**

మయన్మార్‌లో సంభవించిన భూకంపం ధాటికి థాయ్‌లాండ్, చైనాతోపాటూ భారత్‌లోని పలు ప్రాంతాల్లోనూ భూమి కంపించింది. దేశ రాజధాని ఢిల్లీఎన్సీఆర్, కోల్‌కతాతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో స్వల్ప స్థాయిలో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఢిల్లీ, ఘాజియాబాద్, నోయిడా, మేఘాలయా, కోల్‌కతా, మణిపూర్‌లోని ఇంఫాల్‌లో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. మేఘాలయా ఈస్ట్ గారోహిల్స్‌లో 4.4 తీవ్రతతో భూమి కంపించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. ఈ భూ ప్రకంపనలతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఏం జరుగుతోందో అన్న టెన్షన్‌తో ఇళ్లు, కార్యాలయాల నుంచి రోడ్లపైకి పరుగులు తీశారు.




మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు నక్క అనిల్ , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోసం తన సొంత ఖర్చులతో వాల్ రైటింగ్ రాయిస్తున్నాడు. ఎమ్మెల్యే సత్యం చేస్తున్న వివిధ కార్యక్రమాలను తీసుకొని, ఆయా గ్రామాల్లో వాల్ రైటింగ్ రాయిస్తున్నాడు. 'నక్క అనిల్ సత్యం అన్న సైనికుడు' అంటూ రాసిన వాల్ రైటింగ్ ఆకట్టుకుంటుంది. ఈ సందర్భంగా అనిల్ ను పలువురు కాంగ్రెస్ నేతలు అభినందించారు.

– కలంజ్యోతి, మల్యాల

## ఎమ్మెల్యే వివేకానంద్ ను కలిసిన
# మాదిగ చైతన్య సంక్షేమ సంఘం

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మాదిగ చైతన్య సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు జి.బలరాం, ప్రధాన కార్యదర్శి బి.బాలరాజు కోశాధికారి జి.పరమేష్, ఇతర కార్యవర్గ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పి.సాయిలు, కె.యాదగిరి, ఏ.అంజనేయులు, కె.గోపాల్ జి.యాదగిరి ఏ.సత్యనా రాయణ, దప్పు రవీందర్, పి. శ్రీహరి జి.రామ్మూర్తి, కే.రాజు, జి. ఉపేందర్, ఎ.చింటూ, ఎ.వెంకటేష్, కమిటీ గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కలంజ్యోతి 3
శనివారం 29.03.2025 General News

## రెండు లక్షల ఉద్యోగాలు
# ఏమయ్యాయి?

**బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి**

- **యువజన డిక్లరేషన్ ఏమైంది?**
- **ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారు?**
- **కొత్త పథకాలతో మోసాలకు కుట్ర!**



**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి మోసం చేసేందుకు కొత్త పథకాలను ప్రవేశపెట్టేందుకు కుట్రలు చేస్తుందని బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి విరుచుకుపడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్న ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. యువజన డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ప్రభుత్వ హామీలను ప్రకటనలకే పరిమితమయ్యాయని రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని, మహిళలకు పోటీలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. యువ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా ప్రతి ఒక్కరికి రూ.10లక్షల రుణాలను చెల్లించాలన్నారు. జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నియోజకవర్గంలో కొనసాగుతున్న అప్రజాస్మిక పాలనపై పోరాటాలకు వెనుకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో అర్థం రవి, లక్ష్మయ్య, సుల్తాన్, విష్ణు, దామోదర్, భీముడు, అహ్మద్, అర్జునయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల కృషితోనే
# ఉత్తమ ఫలితాలు

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**కలంజ్యోతి, నిర్మల్ :** అధికారుల కృషి ఫలితంగా జిల్లాకు ఉత్తమ ఫలితాల సాధన సాధ్య పడిందని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శ్రీనిధి రుణ బకాయిల వసూలులో ఉత్తమ స్థానంలో నిలిచి అవార్డు సాధించిన అధికారులను, సిబ్బందిని కలెక్టర్ అభిలాష అభినవ్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో శ్రీనిధి రుణ బకాయిల వసూలులో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేసి రాష్ట్రస్థాయిలోనే రెండవ స్థానంలో నిలిచారు.ఇటీవలే రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాలు అందుకున్న లోకేశ్వరం మండల ప్రగతి మహిళా సమాఖ్య బృందానికి, అధికారులకు కలెక్టర్ ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా తమ స్థానం సంపాదించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇటువంటి అవార్డులను మరిన్ని సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డిఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, శ్రీనిధి రీజినల్ మేనేజర్ సరిత, మండల సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ డిమాండ్‌కి అనుగుణంగా పటిష్ట చర్యలు

**జగిత్యాల సూపరింటెండ్ ఇంజినీర్ సాలియానాయక్**

కలంజ్యోతి, జగిత్యాల : ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కి అనుగుణంగా జగిత్యాల జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల సూపరింటెండ్ ఇంజినీర్ సాలియానాయక్ అన్నారు. శుక్రవారం కథలాపూర్ సెక్షన్ పరిధిలో చింతకుంట సబ్ స్టేషన్ లో రెండు ఫీడర్లకి కలిపి ఉన్న ఒకే బ్రేకర్ స్థానంలో అదనపు నూతన బ్రేకర్ ప్రారంభించి రెండు ఫీడర్లకు రెండు బ్రేకర్ లు చేయడం వల్ల వినియోగదారులకు నిరంతర సరఫరా చేయగలమని తెలిపారు. ఈ సందర్భంగా కథలపూర్ స్థానిక పొలాల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట నిర్వహించి రైతులకు కెపాసిటర్ వాడడం వలన వాటి ఉపయోగాలు, విద్యుత్ సమస్యలుంటే లోకల్ సిబ్బందితో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. విద్యుత్ భద్రత సూత్రాలు రైతులకి సూచించారు. అనంతరం కోరుట్ల టౌన్ -2 సెక్షన్ పరిధిలో నూతన 63కేవీ, ఐలాపూర్ లో 100 కేవి నియంత్రికలను ఛార్జ్ చేసి ఓవర్ లోడు సమస్యని పరిష్కరించామని తెలిపారు. కార్యక్రమాల్లో మెట్పల్లి డీఈ గంగారాం, ఏడీఈలు అంజనేయరావు, రఘుపతి, ఏఈలు భూమేశ్వర్, సత్యనారాయణ, నవీన్, విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**కలంజ్యోతి, నర్సాపూర్ :** వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా హత్నూర మండలంలోని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు ముస్లింలు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే వక్ఫ్ సవరణ బిల్లు 2024ను తక్షణమే ఉపసంహరించుకోని వక్ఫ్ ఆస్తులను కాపాడాలని కోరారు. ముస్లిం సమాజం ఎన్నటికీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ బిల్లును అంగీకరించబోదని వక్ఫ్ బిల్లును ఉపసంహరించే వరకు మా పోరాటం ఆగదని తెలిపారు. కార్యక్రమంలో హత్నూర మజీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ హాది నవాబ్ సాబ్, ఉపాధ్యక్షులు షారుల్లా సాబ్, మౌలానా ముఫ్తి అబ్దుల్ బారి, మౌలానా ఇంతియాజ్ అలీ, పాషా భాయ్, వాజిద్, అఫ్జల్, జహీర్. జావిద్, సద్దు, సలీం, ఖలీల్, వహీద్, వసీం, షన్ను, ఆసీఫ్, ఖదీర్, యూసుఫ్ బాబా, అబ్దుల్ ఖదీర్, మసూద్, రఫీ, ఎజాజ్, అజ్జు, ఆఫ్రిద్, ఆరీఫ్, సిరాజ్, సాబేర్, గౌస్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

**చెన్నారావుపేట మండల వ్యవసాయ అధికారి**

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** మండలంలోని గ్రామాల మహిళ రైతులకు 202425వ సంవత్సరంలో ఎస్ఎంఏఎం కింద సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయనున్నట్లు చెన్నారావు పేట మండల వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలోని మహిళ రైతులు కింద పేర్కొన్న పరికరాలను శనివారం లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. బ్యాటరీ స్పేర్, పవర్ స్ప్రేయర్, రోటవేటర్, డిస్క్ హారో/కల్టివేటర్, ట్రాక్టర్ మొదలగు యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.



## చిన్న జయంతి ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన

**కలంజ్యోతి, మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు శ్రీఆంజనేయస్వామి చిన్న జయంతి ఉత్సవాలు సమీపిస్తున్నందున ఉత్సవ ఏర్పాట్లను అడిషినల్ కలెక్టర్ బీఎస్ లత శుక్రవారం ఆలయ పరిసర ప్రాంతాలను, ఏర్పాట్లను పరిశీలించారు. ఆమె వెంట ఆర్డీవో మధుసూదన్, ఈవో శ్రీకాంత్ రావు, తహసీల్దార్ మునిందర్, ఆర్ఐ తిరుపతి, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

4 కలంజ్యోతి
శనివారం 29.03.2025 General News



## వేసవి సెలవుల్లో పిల్లల భద్రతే ప్రధాన లక్ష్యం

### షీ టీం ఇంచార్జ్ విజయలక్ష్మి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :**వేసవి సెలవుల్లో ఇంట్లో పిల్లలు ఒంటరిగా ఉండే అవకాశం ఉన్నపుడు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే షీ టీం నంబర్‌కి సమాచారం అందించాలని నాగర్ కర్నూల్ షీ టీం ఇంచార్జ్ విజయలక్ష్మి సూచించారు. తాడూర్ మండలం కేజీబీవీ పాఠశాలలో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సెలవులు రాబో తున్నాయి, పిల్లలు ఇంటి దగ్గరే ఉండే అవకాశం ఎక్కువ ఉంటుంది.ఎవరైనా అమ్మాయి ల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే, లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాల న్నారు. అమ్మాయిలు ఎక్కువగా తెలిసినవారితోనే మోసపోతు న్నారన్నా రు. కుటుంబం వెలుపలి వ్యక్తులను అంత ఈజీగా నమ్మకూ డదని తెలిపారు. కొత్తగా పరిచయమైన వ్యక్తులతో వ్యక్తిగత విషయాలు షేర్ చేయడం చాలా ప్రమాదకరం అని హెచ్చరించారు. అనంతరం భరోసా కోఆర్డినేటర్ శ్రీలత మాట్లా డుతూ, మైనర్ అమ్మాయిలు లైంగిక వేధిం పులకు గురైతే భరోసా కేంద్రం అండగా ఉంటుందన్నారు. భరోసాలో బాధితులకు స్టేట్ మెంట్ రికార్డు, కౌన్సిలింగ్, మెడికల్ టెస్ట్ లు, లీగల్ సపోర్ట్ ఉంటాయని, బాలికలను వేధిస్తే, పోక్సో చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఇంచార్జి మంజుల, షీ టీం మెంబర్ వెంకటయ్య, తాడూర్ పోలీస్ స్టేషన్ నుంచి రమేష్, వెంకట్ , భారతి భరోసా టీం, టీచర్స్ పాల్గొన్నారు.



## భక్త మార్కండేయ ఆలయంలో రుద్రాహోమం

**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలోని కొత్తపేటలో శ్రీభక్త మా ర్కండేయ ఆలయంలో శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా శుక్రవా రం రుద్రాహోమం కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం రుద్రాహోమం చేశారు. హోమం వలన ఆధ్యాత్మిక వృద్ధి, గ్రహ దోషాలు తొలగిపోతాయని, మంచి ఆరోగ్యం, కోరికలు నెరవేరుతాయని ఆలయ అర్చకులు కృష్ణకాంత్ తెలిపారు. ఈ హోమంలో మ్యాన్ జమున గణేష్ , గాదె స్రవంతి శ్రీనివాస్, మ్యాక రేఖ శ్రీధర్, వడ్లకొండ లక్ష్మి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ పోలీస్.. మీ పోలీస్

### ఎస్పీ జానకీషర్మిల


**కలంజ్యోతి, నిర్మల్ :** ప్రజల శాంతి భద్రతలు కాపాడడం, నిరంతర ప్రజాక్షేమ కోసం పాటు పడడంలో పోలీసులు బాధ్యతలు నిర్వహి స్తుంటార నీ, వారు క్షేమంగా ఉంటే సమాజం భద్రంగా ఉంటుందని ఎస్పీ జి. జానకి షర్మిల అన్నారు. ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో జిల్లాలోని 30 సంవత్సరాల వయస్సు పై బడిన 703 మంది పోలీస్ సిబ్బందికి స్థానిక ప్రభుత్వాసుపత్రి అధికారుల సహకారంతో వైద్య పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పరీక్షలు జరప డంలో విశేష కృషి చేసిన డాక్టర్లకు, ఆసుపత్రి ల్యాబ్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి నిర్మల్ పోలీస్ ప్రధాన కార్యాలయం లో నిర్మల్ జిల్లా ఎస్పీ సన్మానించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజు వారి బాధ్యతలకు ఆటంకం కలుగకుండా జిల్లా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించటం చాలా హర్షణీయమని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. జిల్లా ప్రజల శాంతి భద్రతలు చూడటంలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్యం మీద ధ్యాస పెట్టలేరన్నారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వైద్యాధికారులు నిర్మల్ జిల్లా పోలీస్ సిబ్బందికి పరీక్షలు నిర్వహించినందుకు జిల్లా పోలీసు శాఖ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది వైద్య అధికారులు కలసి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఏఓ యూనస్ అలి, ఇన్స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేష్, ఎస్ఐ లు , ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం

### జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**కలంజ్యోతి, జగిత్యాల :** శాంతి భద్రతల పరిరక్ష ణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపే తం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహి స్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవా రం అర్ధరాత్రి సమయంలో జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల మెట్పల్లి ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావాన్ని పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యమని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చు అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ





గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు.








# మేనిఫెస్టో హామీలు అమలు చేసేవరకూ ఉద్యమిస్తాం

**జగిత్యాల జెడ్పీ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

**కలంజ్యోతి, జగిత్యాల :** మేనిఫెస్టో హామీలు అమలు చేసే వరకు ఉద్యమిస్తామని మాజీ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామ రక్ష అని మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక బీఆరెస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజా గొంతుకగా, ప్రజల పక్షాన సభలో ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. పోరాట పటిమ కలిగిన పార్టీ బీఆర్ఎస్ కాబట్టే అధికారం ఉన్న లేకున్నా ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఓ వైపు కేటీఆర్, హరీష్‌లు ప్రభుత్వ వైఫల్యలపై ప్రశ్నలతో ముచ్చమాటలు పట్టిస్తే, మండలిలో బీఆర్ఎస్



ప్రజాప్రతినిధులు కవితక్క ఆధ్వర్యంలో వినూత్న రీతిలో హామీలపై ప్రదర్శనలు చేస్తూనే, హామీల అమలుపై ప్రశ్నించి ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేశారన్నారు. అధికార పక్షం, ప్రతి పక్షం అంటే ఏంటో, అది ఎలా ఉండాలో ఎం పని చెయ్యాలో చేసి చూపిస్తున్న ఘనత బీఆర్ఎస్ పార్టీదేన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి పార్టీ మారిన ఎమ్మెల్యే అసెంబ్లీలో ఎక్కడా కనిపించలేదని ఆఖరికి ఆయన మాట కూడా వినిపించిన దాఖలాలు లేవన్నారు. గ్రోక్ సంస్థ సర్వే లో సీఎం కేసీఆర్ ఉత్తమ సీఎంగా పేరు రావడం శుభపరిణామన్నారు. జగిత్యాల జిల్లాలో సమస్యలపై ఎమ్మెల్సీలు కవితక్క, ఎల్ రమణ బీర్పూర్ మండలంలోని రోళ్ళావాగు ప్రాజెక్టు కు షటర్ లు బిగించాలని, కొండగట్టు అంజన్న అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరినట్లు గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనందరావు, ఉపాధ్యక్షుడు వొళ్లెం మల్లేశం, రైతు సమన్వయ సమితి బాధ్యులు అల్లాల దామోదర్ రావు, వెంకటేశ్వర్ రావు, నాయకులు రిజ్వాన్, గంగిపెల్లి వేణు, గాజుల శ్రీనివాస్, గంగిపెల్లి శేఖర్, కోటగిరి మోహన్, అజుమ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయం

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి**

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** ప్రజాస్వామ్య పరిరక్షణ మహాత్మాగాంధీ, బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న 'జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి, భూపతిరెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

**బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ**

**కలంజ్యోతి, కుత్బుల్లాపూర్ :** దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ సమస్యలను మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గాగిల్లాపూర్ తాండా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర రవీందర్ నాయక్ జన్మదిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## పేకాట స్థావరంపై దాడులు

**కలంజ్యోతి, జగిత్యాల :** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.22,920, ఆరు మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి, పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## క్రీడాకారులకు ఆర్థికసాయం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన కంది కృష్ణ చైతన్యరెడ్డి కుమార్తె ఆద్య పుట్టినరోజు సందర్భంగా గీసుకొండలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర పురుషుల, మహిళ కోకో జట్లకు కోచింగ్ క్యాంప్ లోని క్రీడాకారులకు భోజనం ఖర్చుల నిమిత్తం రూ.5వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆద్యకు తెలంగాణ కోకో టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు, కృష్ణ చైతన్యరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.





## రేపాక జామ మసీద్‌లో ఇఫ్తార్ విందు

**కలంజ్యోతి, ఇల్లంతకుంట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలోని జామ మసీద్ లో మండల అధ్యక్షులు మహ్మద్ సలావొద్దీన్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలోని షేబ్ ఏ ఖాదర్.. సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అనంతరం మసీద్ కు చెందిన మొలిసాబ్ ముంషాద్ కి పూలదండాలు వేసి స్వీట్ లు తినిపించారు. కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల నూర్ బాషా సంఘం అధ్యక్షుడు సలావొద్దీన్ తో పాటు ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్ గౌడ్, ఎండీ ఆలీమ్, షాబీర్, సాధిక్, కుర్షిద్, మున్నా, రెహన్, ఆఫ్రిద్, అహద్, అసిఫ్, తదితరులు పాల్గొన్నారు.